For your kind opin[illegible]
respects by author

శ్రీ మేధా దక్షిణామూర్తి శ్లోకములు

(శ్రీ శంకర భగవత్పాదుల విరచితమునకు అనువాదము)

రచయిత:

వాడ్రేవు చలమయ్య,

టవునుహాలు వీధి, విశాఖపట్నం..!

శ్రీ నలనామ శ్రావణ శు ౧౩
సోమవారం (9-8-76)

సర్వహక్కులు గ్రంథకర్తవి

వెల అమూల్యము

విమ్కో ప్రింటర్స్,
కొత్తరోడ్, విశాఖపట్నం-1

పీఠిక

శ్రీ శంకర భగవత్పాద విరచితమగు శ్రీ మేధా దక్షిణామూర్తి స్తోత్రములందలి వేదాంతార్థము అపారమైనది. దానిని తరచినకొలది అద్వైతసిద్ధి కరతలామలకమై జ్ఞానము బడయగలరు.

శ్రీ దేవీ కృపవల్లను పెద్దలాశీస్సువల్లను యిప్పుడీ స్తోత్రశ్లోకములకు పలువిమర్శలు వ్యాఖ్యానములు స్థాలీపులాకన్యాయముగ గ్రహించి, అనువగునంతవరకు మూలమందలి భావము ననుసరించి సుబోధకరముగ అర్థమును విశదీకరించి గీత పద్యములలో వ్రాసితిని. ఈ నా ప్రయత్నమెంతవరకు సఫలమైనదో విజ్ఞులు గ్రహించి తగిన ప్రోత్సాహము నీయగోరుచున్నాను.

మరియు అలవికాని తొందరపనులెన్నియున్నను వాటిని లెక్క-చేయక నా యందుగల ఆదరాభిమానములతో స్వల్పకాలములో అచ్చు వేయించిన శ్రీ పోలిశెట్టి అప్పారావుగారు (విమ్‌కో ప్రింటర్సు) శ్రీ దేవీ కృపాపాత్రులయి ఆయురైశ్వర్య వంశాభివృద్ధిని పొందుదురుగాక యని కోరుచున్నాను.

ఇట్లు,
మీ ఆదరాభిమాని
వాడ్రేవు చలమయ్య.

అభివందన పత్రము

శ్రీ వాడ్రేవు చలమయ్యగారు తెలుగు పద్యములలోనికి వ్రాసిన శ్రీ మేధా దక్షిణామూర్తి స్తోత్రమును నేను చదివితిని. ఈ పద్య రచన సరల పదములతోగూడి చదువరులకు శ్రీఘ్రోపస్థితిని గలిగించుచున్నది.

శ్రీ శంకరాచార్యులవారు అద్వైత సిద్ధాంతమును ఈ స్తోత్రమున పొందుపరచి సంక్షేపముగా నీ స్తోత్రమను ప్రకరణమును వ్రాసియున్నారు. ఈస్తోత్రమునందున్న గంభీర వేదాంత తత్వమును జిజ్ఞాసువులు తెలిసికొనలేక పోవుచున్నారుగానీ, మూలవిషయమును స్పష్టపరచుటకుగాను వార్తికకారులు సురేశ్వరాచార్యులవారు "మానసోల్లాస"మను వార్తిక గ్రంథమును వ్రాసినారు. ఆ వార్తిక గ్రంథముగూడ సంస్కృతపద భూయిష్ఠంబగుటం బట్టి ఇటీవల కొందరాంధ్రానువాదమునుగూడ చేసినారు.

ఆ యనువాదములలో మనకవి చలమయ్యగారు ఛందోబద్ధమగు ఆంధ్ర పద్యదశకమును సరలాంధ్రపద గుంభితముగా రచియించి, చదు

వరులకు సుబోధకముగా కంఠస్థీకరణముచేయుటకూ ఝటిత్యర్థావగతికిన్నీ సృష్టించియున్నారు.

ఇంతియగాదు, చలమయ్యగారు శ్రీ శంకరాచార్య కృత లక్ష్మీ నృసింహ స్తోత్రము, శ్రీ చంద్రశేఖరస్తవము, భగవద్గీతాది గ్రంథములకు మృదుశైలిలో పద్యములు ఇంపుగా వ్రాసియున్నారు.

ఈ కవి కవిత సరస మధురాపాత రమణీయమైనది. ఇట్టికూర్పుచే అనేక గ్రంథములను వ్రాసి భక్తులకు ఉపకారముచేయు మేధాశక్తి శ్రీ దక్షిణామూర్తి ఇతనికిచ్చుగాత యని ప్రార్థించుచున్నాను.

ఇట్లు,

విశాఖ, 4-7-'76.

వ్యాకరణ శిరోమణి నిష్ఠల సుబ్బారాయశాస్త్రి,
రిటైర్డు, మిస్సెస్. ఎ.వి.యన్. కాలేజి డిపార్టుమెంటు
సంస్కృత పండితుడు.

ప్రశంస

శ్రీవాగ్దేవు కులాంబుధి
జైవాతృక! చలమయాఖ్య సత్కవితిలకా!
దేవీకృప నీకృతి యాం
ధ్రావని విలసిల్లుఁగాక యక్షరదీప్తిన్!

డెబ్బది యేఁడేఁడుల యపు
డబ్బుర మగుకబ్బము చలమయకవి వ్రాసెన్
గిబ్బరవుతుఁ బొగడుచుఁ దన
నిబ్బర మగు బత్తితావి నిండఁగ దెసలన్.

సుమనోమనోజ్ఞ మగు గ్రం
థముఁ దత్త్వసుధాబ్ధి దక్షిణామూర్తి నుతిన్
రమణీయ గీతములుగా
నమరించిన చలమయకవి నభవుఁడు బ్రోచున్.

మకాం: విశాఖపట్నం,
1-8-1976.

స్వరాజ్యకవి, కవిసార్వభౌమ,
వడ్డాది సీతారామాంజనేయకవి.



అంకితము

గీ॥ పంచభూతంబులెవ్వని పాలనమున
మెలగుచుండగ నిత్యుడై వెలుగుచుండి
మాయకంటక నిర్గుణ మహిమగొన్న
ఆత్మమూర్తికి నర్పింతు అంకితముగ.

శ్రీ మేధా దక్షిణామూర్తి స్తోత్రము

శ్లో॥ విశ్వందర్పణ దృశ్యమాన నగరీ తుల్యం నిజాం తర్గతం
పశ్యన్నాత్మని మాయయా బహిరివోద్భూతం యథానిద్రయా
యస్సాక్షాత్కురుతే ప్రబోధసమయే స్వాత్మానమేవాద్వయం
తస్మై శ్రీగురుమూర్తయే నమ ఇదం శ్రీదక్షిణామూర్తయే॥ 1

స్తోత్రానువాదము

గీ॥ అద్దమందున నగరము నరయునటుల
ప్రకృతియునుగూడ తనయందు ప్రతిఫలింప
కలను యెన్నెన్నొ వింతలు గాంచునట్లు
మాయచే సృష్టి తనయందు స్మరణజేసి
జ్ఞానముదయింప భ్రాంతిగా గాంచగలడు
అట్టి విజ్ఞానతత్వము నందజేయ
నరుగుదెంచిన శ్రీగురు పరమమూర్తి
దక్షిణామూర్తి కెపుడు వందనమొనర్తు. 1

శ్లో॥ బీజస్యాన్తరివాంకురో జగదిదం ప్రాఙ్నిర్వికల్పంపునః
మాయాకల్పిత దేశకాలకలనా వైచిత్ర్యచిత్రీకృతమ్
మాయావీవవిజృంభయత్యపి మహాయోగీవయః స్వేచ్ఛయా
తస్మై శ్రీగురుమూర్తయే నమఇదం శ్రీదక్షిణామూర్తయే॥ 2

గీ॥ ఆత్మ పరమాత్మ విత్తనమట్టులుండి
ఋతువులనుబట్టి పెరిగెడు వృక్షమువలె
కాలసరణిని సృష్టి సంకల్పమరయు,
ఆత్మ పరమాత్మ మాయయందణగియుండి
కార్య కారణరూపమై కలుగుననెడి
విషయమంతయు సూటిగ విపులపరచి
జ్ఞానబోధను జేయు విజ్ఞానఘనుడు
దక్షిణామూర్తికెపుడు వందనమొనర్తు. 2

శ్లో॥ యస్త్వైవస్ఫురణం సదాత్మకమసత్కల్పార్థగం భాసతే
సాక్షాత్తత్త్వమసీతి వేదవచసాయోబోధ యత్యాశ్రితాన్
యత్సాక్షాత్కరణా ద్భవేన్నపునరావృత్తిర్భవాంభోనిధౌ
తస్మై శ్రీగురుమూర్తయే నమఇదం శ్రీదక్షిణామూర్తయే॥ 3

గీ॥ ఏ పరబ్రహ్మశక్తి తానిష్ఠసిద్ధి
సచ్చితానందమూర్తి నెసంగుచుండి
నాశనములేక రూపమున్ నామమొంది
స్వప్రకాశియై కల్పిత జడమునెల్ల
కాంతి దీపింపచేయుచు కాలగతిని
తత్వమసియను సత్యమౌ దారిజూపె,
నట్టి విజ్ఞానమొసగెడు అమరమూర్తి
దక్షిణామూర్తి కెపుడు వందనమొనర్తు. 3

శ్లో॥ నానాచ్ఛిద్రఘటోదరస్థిత మహాదీప ప్రభాభాస్వరం
జ్ఞానం యస్యతు చక్షురాది కరణద్వారా బహిస్పందతే,
జానామీతి యమేవభాన్తమనుభాత్యే తత్సమస్తంజగత్
తస్మై శ్రీగురుమూర్తయే నమఇదం శ్రీదక్షిణామూర్తయే॥ 4

గీ॥ పెక్కు చిల్లులకుండలో పెట్టుదివ్వె
వెలుగు, నాల్గుదిక్కులయందు విస్తరించి
చలనమొందక నన్నియు తెలుపునటుల
చక్షురాద్రీంద్రియంబుల సమితివలన
మిక్కుటంబుగ పరమాత్మ మెరయుచుండు.
మాయలోనున్న సృష్టికి మార్గమతడె
యనెడి విజ్ఞానమొసగెడు నమరమూర్తి
దక్షిణామూర్తికెపుడు వందనమొనర్తు 4

శ్లో॥ దేహం ప్రాణమపీంద్రయాణ్యపి చలాం బుద్ధించ శూన్యంవిదుః
స్త్రీబాలాంధ జడోపమాస్త్వహమితి భ్రాంతాభృశం వాదినః।
మాయాశక్తి విలాసకల్పిత మహావ్యామోహ సంహారిణే
తస్మై శ్రీగురుమూర్తయే నమఇదం శ్రీదక్షిణామూర్తయే॥ 5

గీ॥ బాలురంధులు జడులు దుర్బలులు కలసి
కాయమును, ఇంద్రియములును, గాలి, మనసు,
బుద్ధి, చెడునని శూన్యమైపోవుననుట
భ్రాంతి; యమహా మోహమున్ బాయజేసి
విద్యనుండి యవిద్యను వేరుపఱచి
ఆత్మ నిజతత్వరూపము నందజేయ
నరుగుదెంచిన శ్రీగురు పరమమూర్తి
దక్షిణామూర్తి కెపుడు వందనమొనర్తు. 5

శ్లో॥ రాహుగ్రస్త దివాకరేందు సదృశో మాయాసమాచ్ఛాదనాత్
సన్మాత్రః కరణోప సంహారణతో యోభూత్సుషుప్తః పుమాన్।
ప్రాగస్వాప్సమితి ప్రబోధసమయే యః ప్రత్యభి జ్ఞాయతే
తస్మై శ్రీగురుమూర్తయే నమఇదం శ్రీదక్షిణామూర్తయే॥ 6

గీ॥ నిద్రయను మాయలోబడి నిత్యుడయిన
జీవుడింద్రియ స్తంభనచే సుషుప్తి
యందు; రాహుచేజిక్కు చంద్రార్కులటుల
నుండి, గ్రహణాంతమున కాంతి నొసగుచుండు
నటుల, నిష్కళంకమయిన ఆత్మ నిద్ర
తొలగ తనయనుభవములు తెలియచేయు.
ఇట్టి విజ్ఞానమును దెల్పు నట్టిగురువు
దక్షిణామూర్తి కెపుడు వందనమొనర్తు. 6

శ్లో॥ బాల్యాదిష్వపి జాగ్రదాదిషు తథా సర్వాస్వవస్థాస్వపి
వ్యావృత్తా స్వనువర్తమాన మహమిత్యంతః స్ఫురంతం సదా ।
స్వాత్మానం ప్రకటీకరోతిభజతాం యోభద్రయా ముద్రయా
తస్మై శ్రీగురుమూర్తయే నమఇదం శ్రీదక్షిణామూర్తయే॥ 7

గీ॥ బాల్యమున్ మొదలయిన యవస్థలటుల
జాగ్రదాది యవస్థలు జరిగిపోవు.
ఇట్టివగు నవస్థలనెల్ల నెరుకచేయు
"నేను" నేనను నాతడు నిత్యమగుచు
పెరుగు తరుగులు లేకుండ మెరయునాత్మ.
దాని స్వస్వరూపస్థితి స్వానుభూతి
జ్ఞానముద్రను తెలుపు విజ్ఞానఘనుడు
దక్షిణామూర్తి కెపుడు వందనమొనర్తు. 7

శ్లో॥ విశ్వం పశ్యతి కార్యకారణతయా స్వస్వామిసంబంధతః
శిష్యాచార్యతయా తథైవ పితృపుత్రాద్యాత్మనా భేదతః ।
స్వప్నే జాగ్రతి వా యఏషపురుషో మాయా పరిభ్రామితః
తస్మై శ్రీగురుమూర్తయే నమఇదం శ్రీదక్షిణామూర్తయే॥ 8

గీ॥ జనుడెవండు జాగ్రదవస్థలను మెలంగి
మాయలోఁ జిక్కి భ్రమలోన మరల మరల
కార్య కారణరూపము కలుగజేసి
గురుడనియు, శిష్యుడని, తండ్రి కొడుకులనియు
భేద భావంబులంజెంది పిలుచుచుండు
పురుషుడొక్కడె యీ దేహపురమునందు
వెలుగునిచ్చు; నద్దానిని విశదపరచు
దక్షిణామూర్తి కెపుడు వందనమొనర్తు. 8

శ్లో॥ భూరం భాంస్యనలోఽనిలోఽంబర మహార్నాథో హిమాంశుః ప్రమాన్
ఇత్యాభాతి చరాచరాత్మకమిదం యస్యైవమూర్త్యష్టకమ్।
నాన్యత్కించనవిద్యతే విమృశతాం యస్మాత్పరస్మాద్విభో
తస్మై శ్రీగురుమూర్తయే నమఇదం శ్రీదక్షిణామూర్తయే॥ 9

గీ॥ పగలు చైతన్యమొసగెడి భాస్కరునకు
తాపమునుదీర్ప రేయి సుధాకరునకు
పంచభూత పూరుషులకు ప్రభువౌకండె;
నీచరాచరమూర్తులన్ దెనగి అష్ట
విధములుగ బ్రకటితమయి వెలుగుచున్న
స్థిరముగానుండు పరమాత్మ నెరుకపరచు
ప్రజ్ఞకలిగిన గురుదేవు బ్రహ్మవేత్త
దక్షిణామూర్తి కెపుడు వందనమొనర్తు. 9

వటవిటపి సమీపే భూమిభాగే నిషణ్ణం సకల మునిజనానాం జ్ఞానదాతారమారాత్.
త్రిభువనగురుమీశం దక్షిణామూర్తిదేవం జననమరణదుఃఖచ్ఛేద దక్షం నమామి.

చిత్రం వటతరోర్మూలే వృద్ధాశ్శిష్యా గురుర్యువా
గురోస్తు మౌనం వ్యాఖ్యానం శిష్యాస్తు ఛిన్న సంశయాః ॥

ఫ ల శ్రు తి

శ్లో॥ సర్వాత్మత్వమితి స్ఫుటీకృతమిదం యస్మాదముష్మింస్తవే
తేనాస్య శ్రవణాత్తదర్థమననా ద్ధ్యానాచ్చ సంకీర్తనాత్ ।
సర్వాత్మత్వ మహావిభూతి సహితం స్యాదీశ్వరత్వం తతః
సిద్ధ్యేత్ తత్పునరష్టధా పరిణతం చైశ్వర్యమవ్యాహతమ్.

ఓం నమః ప్రణవార్థాయ శుద్ధజ్ఞానైక మూర్తయే
నిర్మలాయ ప్రశాంతాయ దక్షిణామూర్తయే నమః ।

గురవే సర్వలోకానాం భిషజే భవరోగిణాం నిధయే సర్వ
విద్యానాం దక్షిణామూర్తయే నమః

ఫ ల శ్రు తి

గీ॥ తరుణమార్గము నందించు తరుణమందు
ఎవరిబోధల సంశయ మెల్లపోయి
సచ్చిదానంద తత్వమున్ స్పష్టపఱప
ఎఱిగినప్పుడు మననము ఒఱిపినపుడు
తన్ను తాదెలిసికొన మహోన్నతిగని
నిత్యమైనట్టి దానిపై నిలిపి మదిని
ఒరులకిచ్చి తరింప జేయుటయెగాక
అష్టవిధముల సంపద లనుభవించు.

నా రచనలు

1) సంస్కృతి "గ్రే" ఎలిజీకి అనువాదము ... 0–50

2) "తేనెవెల్లువలు" ఖండకావ్యము ... 1–00
(Commended for Library use by Govt.,
R. C. No. 4184. C. A. 3/74.)

3) "భావనీచికలు" ఖండకావ్యము ... 1–00

4) "గాలివాన" కావ్యము ... 1–25

5) సంక్షేప రామాయణము ... 1–00

6) శ్రీ భగవద్గీతా యోగసారము ... 1–50
(Approved by Govt., R C.No. 2-E. 1/72 D/ 20-5-72)

7) శ్రీ లక్ష్మీ నృసింహ స్తోత్రము ... 0–25
(శ్రీ శంకర భగవత్పాదుల శ్లోకముల కనువాదము)

8) శ్రీ చంద్రశేఖరస్తవము ... 0-25
(శ్రీ శంకర భగవత్పాదుల శ్లోకముల కనువాదము)

9) శ్రీ దేవీ అష్టకము, అష్టనామాక్షర స్తోత్రము ... 0-25

10) శ్రీ వేంకటేశ్వర సుప్రభాతము ... 0-50

11) శ్రీ లక్ష్మీ నృసింహాష్టకము ... 0-25
(శ్రీరామకవి విరచిత శ్లోకముల కనువాదము)

12) శివతాండవస్తోత్ర అనువాదము ... 0-25

ప్రాప్తిస్థానము:
వాడ్రేవు చలమయ్య,
టౌవునుహాలు వీధి, విశాఖపట్నం-1.